




# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 03-04-2024 సంపుటి : 06 సంచిక : 204 పేజీలు : 8 వెల : రూ


## అంతటా కాంగ్రెస్ ను తుడిచిపారేయండి: ప్రధాని మోడీ



రుద్రపూర్: బిజెపి కనుక మూడో సారి అధికారంలోకి వస్తే 'అగ్గి మీద గుగ్గిలమే' అంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. ఉత్తరాఖండ్ కు చెందిన ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలోని రుద్రపూర్ నుంచి ఆయన లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని మొదలెడుతూ కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. అధికారంలో లేకపోవడంతో కాంగ్రెస్ కు ఏమీ పాలుపోవడంలేదు. అన్ని చోట్ల నుంచి కాంగ్రెస్ ను తుడిచివేయాలని మోడీ అన్నారు. కాంగ్రెస్ షెహజాదా(రాహుల్ గాంధీ) మరో సారి మోడీ ప్రభుత్వం వస్తే దేశంలో అగ్గి రాజుకుంటుందని హెచ్చరించారు. వారు అధికారం కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో అగ్గి వగైరా మాట్లాడుతున్నారని ప్రధాని అన్నారు. వారిని ఇలాగే వదిలేస్తారా? వారిని మీరు శిక్షించరా? వారి పార్టీ దేశాన్ని అస్థిరం వైపుకు, అరాజకం వైపుకు నెట్టాలనుకుంటోందని విమర్శించారు. ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో ఆదివారం రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ మ్యాచ్ ఫిక్సింగ్ ద్వారా బిజెపి ఎన్నికల్లో గెలిస్తే మొదట రాజ్యాంగాన్ని మార్చేస్తుంది. తర్వాత దేశాన్ని నిప్పుల కుంపటి చేస్తుంది అన్నారు. ఇదిలావుండగా అవినీతికి వ్యతిరేకంగా తమ చర్యలు కొనసాగుతాయని ప్రధాని నరేంద్ర మోడీ వాగ్దానం చేశారు. 'అవినీతిపరులు జైలుకు వెళ్లాలని మీరు కోరుకోరా, అవినీతిపరులు నన్ను తిడుతున్నారు, బెదిరిస్తున్నారు. కానీ వారు నన్ను వంచలేరు. ప్రతి అవినీతిప రుడిపై చర్య తీసుకోవడం జరుగుతుంది' అంటూ మోడీ తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జెఎంఎం నాయకుడు హేమంత్ సోరేన్ వేర్వేరు అవినీతి కేసుల్లో అరెస్టయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖలు చేయడం గమనార్హం. బిజెపిని గెలిపించి, తమని మరింత బలోపేతం చేస్తే దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మలుస్తామని ఆయన తెలిపారు. 'మోడీ గ్యారంటీ అంటే గ్యారంటీని నెరవేర్చడమే' అని ఆయన అన్నారు.

## ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాం: సీఎం జగన్




మదనపల్లి ఏప్రిల్2 : వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలవబోతుంది. ఎక్కడా ఒక్క సీటు కూడా తగ్గేందుకు వీలు లేదు.. డబుల్ సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను..
మీరంతా కూడా సిద్ధమేనా'
అంటూ మదనపల్లిలో 'మేమంతా సిద్ధం' బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారుమదనపల్లిలో కనిపిస్తున్న ప్రజాభిమానం.. జనసముద్రంలా తలపిస్తోందన్నారు సీఎం జగన్. పేదల వ్యతిరేకులను, పెత్తందారులను, ప్రతిపక్ష కూటమిని ఓడించాలన్న సంకల్పంతో తరలివచ్చిన సమరయోధుల సముద్రంలా కనిపిస్తుందని తెలిపారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో ఆరు వారాల్లో జరగబోయే కురుసంగ్రామంలో పేదల పక్షాన, పేదల భవిష్యత్తు కోసం భవిష్యత్తులో గొప్ప విజయం కళ్ల ఎదుటే కనిపిస్తుందన్నారు. మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో ప్రజాభిమానం పోటెత్తింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ఆరోరోజు దిగ్విజయంగా సాగుతోంది. మంగళవారం చిత్తూరు జిల్లాలో దారిపోడవునా సీఎం జగన్‌కు జనం నీరాజనాలు పలికారు. 'మేమంతా సిద్ధం'లో భాగంగా మదనపల్లి బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశామని.. 99 శాతం వాగ్దానాలు నెరవేర్చి ఓట్లు అడుగుతున్నామని చెప్పారువారికి ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేదుఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని.. ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతన్నామని తెలిపారు. అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం ఏ ఒక్కరికీ లేదని దుయ్యబట్టారు. ఒక్కడిపై ఎంతమంది దాడి చేస్తున్నారో చూడాలని అన్నారు. 30 పార్టీలు కలిసి వచ్చినా భయపడతామా?'ఇంతమంది జతకట్టి వచ్చినా వాళ్లకు తెలియని విషయం ఏంటంటే.. 99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి పరీక్షలకు భయపడుతాడా?. అటు వైపు గతంలో పరీక్షలు రాసి 10 మార్కులు కూడా తెచ్చుకొని వారు ఉన్నారు. ఇటు ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా భావించి 99 శాతం హామీలు నెరవేర్చిన మీ జగన్ ఉన్నారు. విలువలు, విశ్వసనీయత లేని వారు 30 పార్టీలు కలిసి వచ్చినా భయపడతామా. మేము మంచి చేయకపోతే ఇంతమంది కలిసి మాపై పోటీ చేస్తారా?. 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేని చంద్రబాబు మా ముందు నిలబడగలరా. విపక్షాల పొత్తులు చూసి ఎవరూ భయపడటం లేదు. మనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందించాం. ఇంటింటికి వెళ్లి ఓటు అడిగే నైతిక హక్కు మనకు మాత్రమే ఉంది' అని పేర్కొన్నారు.

## నా అనుకున్న వాళ్లను నాశనం చేశాడు



**హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడు**
**ఇప్పుడున్న జగన్ నా అన్న కాదు**
**కడపలో పోటీ తనకు అంత ఈజీ కాదు**
**అయినా పోటీకి దిగక తప్పడం లేదు**
**వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,ఏప్రిల్2(: నా అనుకున్న వాళ్లందరినీ సీఎం జగన్ నాశనం చేశాడని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తాజాగా సీఎం జగన్ మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హత్యా రాజకీయాలను ప్రోత్సాహించాడని కుండబద్దలు కొట్టారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు గాను కాంగ్రెస్ అధిష్ఠానం తొలి అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన కొద్దిసేపటి తర్వాత ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తాను కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నిలబడుతున్నానని, ఈ నిర్ణయం తనకు సులువైంది కాదని అన్నారు. ఈ నిర్ణయం తన కుటుంబాన్ని చీలుస్తుందని, వైఎస్సార్ అభిమానుల్ని గందరగోళంలో పడేలా చేస్తుందని, అయినా తప్పనిసరి పరిస్థితుల్లో కడప ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దిగాల్సి వస్తోందని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి తన అన్న అని, ఆయనంటే తనకు ద్వేషం లేదని, గత ఎన్నికల సమయంలో తనని చెల్లే కాదు బిడ్డ అని పిలిచాడని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. కానీ.. సీఎం అయ్యాక జగన్ మారిపోయాడని, ఇప్పుడున్న జగన్ తనకు పరిచయడం లేడని బాంబ్ పేల్చారు. వివేకాను హత్య చేసిన వారికే కడపలో ఎంపీ అభ్యర్థిగా సీట్ ఇచ్చాడని, ఇది తెలిసి తాను తట్టుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య చేసిన వాళ్లకు శిక్ష విధించలేదని.. చేసిన వాళ్లు, చేయించిన వాళ్లు తప్పించుకొని తిరుగుతున్నారని ఉద్ఘాటించారు. అన్ని సాక్ష్యాలు ఉన్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అధికారం వాడుకొని, జగనే వాళ్లని రక్షిస్తున్నాడని ఆరోపణలు గుప్పించారు. అవినాష్ రెడ్డిని వెనకేసుకు వస్తున్నాడని, మళ్లీ అతనికే సీట్ ఇచ్చాడని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రక్తంలో మునిగిపోయిందని, వివేకా హత్యను రాజకీయం కోసం వాడుకున్నారని, ఈ విషయం తమకు చాలా ఆలస్యంగా అర్థం అయ్యిందని పేర్కొన్నారు. చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసిన వాళ్లకే జగన్ .. కడప ఎంపీ టికెట్ ఇచ్చారని షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసే లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటించిన అనంతరం ఇడుపులపాయలో ఆమె మీడియాతో మాట్లాడారు. మా చిన్నాన్న వివేకానందరెడ్డిని హత్య చేసిన వాళ్లను, చేయించిన వాళ్లను జగన్ వెనకేసుకొస్తున్నారు. హంతకులు తప్పించుకొని తిరుగుతున్నా శిక్ష పడకుండా జగన్ వారిని కాపాడుతున్నారు. చిన్నాన్నను హత్య చేయించిన అవినాష్ రెడ్డికి జగన్ వైకాపా టికెట్ ఇవ్వడం తట్టుకోలేక పోయానన్నారు. వైఎస్సార్, వివేకా రామ-లక్ష్మణుడి లా ఉండేవాళ్లని.. తనని ఎంపీగా చూడాలన్నదే వివేకా ఆఖరి కోరిక అని షర్మిల పేర్కొన్నారు. తనని ఎంపీగా ఉండమని ఎందుకు అడిగారో ఆనాడు అర్థం కాలేదని, ఇవాళ అర్థం అయ్యిందని చెప్పారు. న్యాయం కోసం సునీత గడప గడపకు తిరుగుతున్నారని, న్యాయం కోసం ఆమె ఎక్కని మెట్టు లేదని అన్నారు. తాను హత్యా రాజకీయాలకు పూర్తి విరుద్ధమని పునరుద్ఘాటించారు. ఒక హంతకుడు పార్లమెంట్ మెట్టు ఎక్కకూడదనే తాను కడప ఎంపీగా బరిలోకి దిగుతున్నానని వివరణ ఇచ్చారు. ఒక్క అవకాశం అని చెప్పి రాష్ట్రాన్ని ముంచారని.. రాజన్న రాజ్యమని చెప్పి రాక్షస రాజ్యం తెచ్చాడని తూర్పారపట్టారు. ఒక్క ఛాన్స్ ఇస్తే.. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశాడని కడిగిపారేశారు. మద్యం ఏరులై పాలించాడని నిప్పులు చెరిగారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించి, వారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు. వైఎస్సార్.. కాంగ్రెస్ పార్టీ నాయకుడని, కాంగ్రెస్ తరఫున 10 ఎన్నికల్లో గెలిచారని, పదవులు లేకున్నా పార్టీలో నిలబడ్డాడని అన్నారు.

## తక్షణమే పెన్షన్ల పంపిణీ చేయండి

**సిఎస్‌కు ఫోన్ చేసిన టిడిపి అధినేత బాబు**

అమరావతి,ఏప్రిల్2(: రాష్ట్రంలో తక్షణమే ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు మంగళవారం సీఎస్‌కు టీడీపీ అధినేత ఫోన్ చేశారు. పెన్షన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్న విషయాన్ని ప్రస్తావించారు. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దనే పింఛను పంపిణీ చేయాల్సిన అసవరం ఉందని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వెంటనే పెన్షన్ పంపిణీ చేపట్టాలని వినతి చేశారు. ఎండల సమయంలో లబ్దిదారులు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ప్రధాన కార్యదర్శికి టీడీపీ అధినేత వివరించారు. సచివాలయం సిబ్బంది, ఇతర ప్రభుత్వ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేపట్టలన్నారు. ఏ ఒక్క లబ్దిదారుడికీ ఇబ్బంది లేకుండా వెంటనే పంపిణీ ప్రక్రియను చేపట్టాలని చంద్రబాబు ఫోన్‌లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనాతోనూ చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. పెన్షన్‌ల విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేలా ప్రభుత్వానికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్రం ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు.

## మోసం తెలిసాకనే ప్రశ్నిస్తున్నా..

**ఒకరిని ఒక్కసారే మోసగించగలరు**
**ఎక్కడైనా చర్చకు రావడానికి నేను సిద్ధం**
**మా అన్నను చంపిన వారిని కాపాడడం దారుణం**
**వైఎస్ వివేకా కూతురు సునీత వ్యాఖ్యలు**



అమరావతి,ఏప్రిల్2): ఎవరినైనా ఒకసారి మోసం చేయవచ్చుని.. పదేపదే చేయలేరనే విషయాన్ని గ్రహించాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత నర్రెడ్డి అన్నారు. వైఎస్ షర్మిల, తాను ఎవరి ప్రభావంతోనో మాట్లాడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని సీఎం జగన్, వైకాపా నేతలను ఉద్దేశించి ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా హత్య జరిగాక తనతో తోలుబొమ్మలాట ఆడుకున్నారని వ్యాఖ్యానించారు. గతంలో మిమ్మల్ని గుడ్డిగా నమ్మి చెప్పినట్లు చేయాల్సి వచ్చిందన్నారు. తప్పును గ్రహించానని.. దాన్ని సరిదిద్దుకునే సమయం వచ్చిందని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు. ప్రజలంతా గ్రహిస్తున్నారని.. వాస్తవాలేంటో వారికి తెలుసన్నారు. హైదరాబాద్, కడపలో తాను అడిగిన ప్రశ్నలకు అన్నగా కాకపోయినా.. సీఎంగానైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగన్‌కు సునీత మరికొన్ని ప్రశ్నలు సంధించారు. ఎమోషన్ మాటలతో ప్రతిసారీ అందర్నీ మోసం చేయలేరన్నారు. వివేకాను చంపిందెవరో దేవుడు, కడప జిల్లా ప్రజలకు తెలుసని అన్నారు. ఆ జిల్లా ప్రజలంటే అందులో మీరు కూడా ఒకరు కదా! అలాంటప్పుడు హత్య ఎవరు చేశారో.. ఎవరు చేయించారో మీకూ తెలిసినట్లే కదా! అది ఎందుకు బయటపెట్టడం లేదు. చెప్పాల్సిన బాధ్యత సీఎంగా మీపై ఉంది.

## ఎపిలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల

**కడప నుంచి షర్మిల పోటీ ఖాయం**
**కాకినాడలో పల్లం రాజు..రాజండ్రిలో రుద్రరాజు**
**బాపట్ల నుంచి మాజీ ఎంపి జెడి శీలం**
**5 పార్లమెంట్, 114 అసెంబ్లీ స్థానాల ప్రకటన**

న్యూఢిల్లీ,ఏప్రిల్2: ఏపీలో 5 పార్లమెంటు, 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. లోక్‌సభ బరిలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉండనున్నారు. కడప పార్లమెంటు స్థానం నుంచి పోటీలో షర్మిల పోటీ చేస్తారు. కాకినాడ స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లం రాజు, రాజమండ్రి స్థానం నుంచి పిసిసి మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, బాపట్ల స్థానం నుంచి కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, కర్నూలు నుంచి రాంపుల్లయ్య యాదవ్ అభ్యర్థిత్వాలు ఖరారయ్యాయి. అలాగే 114 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఆర్థర్ నందికొట్కూరు నుంచి..ఎలీజా చింతలపూడి నుంచి సిట్టింగ్ స్థానాల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఎక్కువ మంది కొత్త వారే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. కొన్ని చోట్ల ప్రముఖ నేతలు ఎవరైనా పోటీ చేయాడానికి ఆసక్తి చూపిస్తే వారికి అవకాశం కల్పించారు. కొత్తంగా 175స్థానాలకు గాను 114 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. శక్తివంచన లేకుండా ప్రయత్నించే వారికే టిక్కెట్లు దక్కినట్లుగా తెలుస్తోంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిన తర్వాత ఆ పార్టీ పోటీ చేస్తుందా లేదా అన్నదానిపై పెద్దగా ఎవరు ఆసక్తి చూపించలేదు. కానీ ఈ సారి షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకోవడంతో పాటు రాష్ట్రం మొత్తం విస్తృతంగా పర్యటించడంతో.. మంచి ఓటు బ్యాంక్ సాధిస్తుందన్న నమ్మకంతో కాంగ్రెస్ శ్రేణుల యాక్టివ్ అవుతున్నాయి. షర్మిల స్వయంగా లోక్‌సభకు పోటీ చేస్తున్నారు. పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై స్పష్టత లేదు. తొలి జాబితాలో పులివెందులకు ఎవరి పేరూ ఖరారు చేయలేదు. వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె లేకపోతే ఆమె తల్లి ఎన్నికల్ల పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. కానీ? ఇంత వరకు ఖరారు కాలేదు., వారు నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. వైఎస్ సునీత పోటీకి అంగీకరిస్తే ఆమె పోటీ చేసే అవకాశం ఉంది. అయితే తమ టార్గెట్ అవినాష్ రెడ్డి అని..ఆయనను ఓడించడమే లక్ష్యమని సునీతారెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలో పులివెందులలో పోటీ చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టతలేదు.



# సంపాదకీయం

బుధవారం 03-04-2024

## ఎన్నికల అస్త్రంగా కచ్చ తీవు

సార్వత్రిక ఎన్నికల సమయంలో బీజేపీ మరో సున్నిత అంశాన్ని తెరపైకి తెచ్చింది. ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 'కచ్చతీవు దీవి'ని శ్రీలంకకు అప్పగించినట్లు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా బహిర్గతమైంది. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్‌లో స్పందించారు. 'ఆశ్చర్యం వేసింది.. కచ్చతీవు దీవిని కాంగ్రెస్ నిర్మొహమాటంగా శ్రీలంకకు అప్పగించిందనే నిజం వెలుగులోకి వచ్చింది.. కాంగ్రెస్‌ను విశ్వసించలేం.. ప్రతి భారతీయుడికి ఈ ఘటన ఆగ్రహం తెప్పిస్తుంది.. ఎప్పటికీ ఈ దారుణం మన మనసులో నుంచి వెళ్లదు.. దేశ ఐకత్యను, సమగ్రతను, ప్రయోజనాలను 75 ఏళ్లుగా కాంగ్రెస్ దూరం చేస్తూనే ఉంది' అని ప్రధాని విమర్శలు గుప్పించారు. యూపీలోని మీరట్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలోనూ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఇంతకీ కచ్చతీవు వివాదం ఏంటి? ఈ దీవిని శ్రీలంకకు ఎందుకు అప్పగించారు? అనే చర్చ జరుగుతోంది. భారత్‌- శ్రీలంకలను వేరుచేసే పాక్ జల సంధిలో రామేశ్వరం దీవికి సమీపంలో కచ్చతీవు ఉ ంది. భారత్ తీరానికి 20 కిలోమీటర్ల దూరంలోని 1.9 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండే ఈ దీవి విషయంలో 1974లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, శ్రీలంక ప్రధాని సిరిమావో బండారు నాయకేల మధ్య ఓ ఒప్పందం కుదిరింది. అందులో భాగంగానే శ్రీలంకకు కచ్చతీవును అప్పగించారు. అయితే, ఆ దీవిలో ఎవరూ నివాసం ఉండరు, కేవలం మత్స్య సంపదే ఉంటుంది. భారత మత్స్యకారులు అక్కడే ఎక్కువగా వేట సాగిస్తుంటారు. కానీ, ఇటీవల కాలంలో శ్రీలంక సైన్యం భారత జాలర్లపై దాడులు చేయడం, వారిని నిర్బంధించడం వంటివి చేస్తుంది. ఒప్పందం ప్రకారం భారత మత్స్యకారులకు ప్రవేశం ఉన్నప్పటికీ శ్రీలంక తిలోదకాలు ఇచ్చింది. అలాగే, కచ్చతీవులో ఉండే సెయింట్ ఆంటోనీ చర్చిలో ఏటా జరిగే జాతరలో తమిళనాడు నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. తమిళనాడు రామేశ్వరం దీవికి సమీపంలో భారత్‌- శ్రీలంకను వేరుచేస్తున్న పాక్ జలసంధిలో ఉంది. ఈ జలసంధి రెండుదేశాలకు సరిహద్దుగా ఉంటోంది. పాక్ బే, బంగాళాఖాతంతో ఈ జలసంధి కలుపుతోంది. 1974లో అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ, శ్రీలంక ప్రధాని సిరిమావో బండారునాయకేల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా శ్రీలంకకు అప్పగించారు. ఇది చాలా చిన్నదీవి. ఎవరూ ఉ ండరు. అయితే దీనిపరిధిలో మత్స్య సంపద ఎక్కువగా ఉంటుంది. దీంతో భారత మత్స్యకారులు ఇక్కడ వేట ఎక్కువగా సాగిస్తుంటారు. శ్రీలంక తమది అన్న నెపంతో వీరిపై దాడులు చేయడంతో పాటు అరెస్టులు చేస్తోంది. ఈ దీవిలో భారత్ మత్స్యకారులకు ప్రవేశం ఉందని ఒప్పందం స్పష్టం చేస్తున్నా.. శ్రీలంక ఖాతరు చేయడం లేదు. ఇక్కడ సెయింట్ ఆంటోనీ అనే ప్రార్థనామందిరం ఉంది. ఏటా జరిగే ఉత్సవాల్లో తమిళనాడు వాసులు ఎక్కువగా పాల్గొంటారు. భారత రాజ్యాంగ ప్రకారం మన భూభాగాన్ని ఇతర దేశాలకు ఇవ్వాలంటే కచ్చితంగా రాజ్యాంగ సవరణ తప్పనిసరి. 1958లో భారత్‌-తూర్పు పాకిస్థాన్‌ల మధ్య బెరుబరి ప్రాంతం వివాదంగా ఉండేది. భారత ప్రధాని నెహ్రూ, తూర్పు పాకిస్థాన్ గవర్నర్ ఫిరోజ్‌ఖాన్ నూన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బెరుబరిలోని కొంత ప్రాంతాన్ని తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుతం బంగ్లాదేశ్) ఇచ్చారు. అయితే దీనిపై వివాదం చెలరేగడంతో అంశం సుప్రీం కోర్టుకు చేరింది. మన దేశానికి చెందిన ప్రాంతాలను ఇతర దేశాలకు ఇవ్వడం చెల్లదని పేర్కొంది. దీంతో 1960లో రాజ్యాంగ సవరణ చేసి కొంతప్రాంతాన్ని తూర్పు పాక్‌కు ఇచ్చారు. కచ్చతీవు స్వాతంత్ర్యం రాకపూర్వం రామ్‌నాడ్ పాలకుల ఆధీనంలో ఉండేది. ప్రస్తుతం రామేశ్వరం సహా పలుదీవులపై రామ్‌నాడ్ జమీందారుల పాలన సాగేది. అనంతరం భారత్‌లో చేరడం, తమిళనాడు రాష్ట్రం ఏర్పాటు జరిగింది. న్యాయపరంగా చూస్తే ఈ అప్పగింత చెల్లదని తమిళనాడు పక్షాలు వాదిస్తున్నాయి. రాజ్యాంగ సవరణ చేయకుండా ఎలా అప్పగిస్తారని ప్రశ్నిస్తున్నాయి. రామేశ్వరం సహా పలుదీవులు మొదట్లో రామ్‌నాథ్ పాలకుల ఆధీనంలో ఉండేది. తర్వాత అది భారత్‌లో విలీనం కావడం, మద్రాసు రాష్ట్రం ఏర్పడటం జరిగింది. ఇక న్యాయపరంగా చూస్తే దీవిని అప్పగించడం చెల్లదని తమిళనాడు పక్షాలు వాదిస్తున్నాయి. రాజ్యాంగ ప్రకారం మన భూభాగాన్ని ఇతర దేశాలకు అప్పగించాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. రాజ్యాంగ సవరణ చేయకుండా ఎలా శ్రీలంకకు దీవిని ఇచ్చేస్తారని ప్రశ్నిస్తున్నారు. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆర్టీఐ ద్వారా కచ్చతీవులపై అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సమాధానం ఇస్తూ.. 'స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే శ్రీలంక.. తమ అనుమతి లేకుండా భారత నావికాదళం (అప్పటి రాయల్ ఇండియన్ నేవీ) కచ్చతీవులో విన్యాసాలు నిర్వహించకూడదని ప్రకటించింది... అక్టోబర్ 1955లో సిలోన్ ఎయిర్ ఫోర్స్ అక్కడ విన్యాసాలు నిర్వహించింది. మే 10, 1961లో నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సమస్యను అసంబద్ధం అని కొట్టిపారేశారు. 'నేను ఈ చిన్న ద్వీపానికి ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వను.. దానికి మా వాదనలను వదులుకోవడానికి నేను ఏ మాత్రం సంకోచించను.. ఇది నిరవధికంగా పెండింగ్‌లో ఉండటం, పార్లమెంటులో మళ్లీ లేవనెత్తడం నాకు ఇష్టం లేదు' అని నెహ్రూ పేర్కొన్నట్టు అప్పటి కామన్వెల్త్ సెక్రటరీ వైడీ గుండేవియా రూపొందించిన నోట్‌ను పంచుకుంది. 1974 వరకు అధికారికంగా వదులుకునే వరకు భారత్ ప్రతిస్పందనలో అనిశ్చితిని ఇది తెలియజేస్తుందని తెలిపింది. 'ప్రశ్న చట్టపరమైన అంశాలు చాలా క్లిష్టంగా ఉన్నాయి.. ఈ మంత్రిత్వ శాఖలో ప్రశ్న కొంత వివరంగా పరిగణించింది.. భారత్ లేదా సిలోన్ సార్వభౌమాధికారం దావా బలం గురించి స్పష్టమైన ముగింపు తీసుకోలేం' అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక, అగ్నిపర్వత విస్ఫోటనం వల్ల ఏర్పడిన ఈ ద్వీపంపై భారత్ బలమైన వాదన వినిపించిందని 1960లో నాటి అటార్నీ జనరల్ ఎంసీ సెతల్వాద్ అభిప్రాయపడ్డారు. ద్వీపం, దాని చుట్టూ ఉన్న మత్స్య సంపద, ఇతర వనరులపై రామనాథపురం రాజుకు ఈస్ట్ ఇండియా కంపెనీ ఇచ్చిన జమీందారీ హక్కులను ఉదాహరణగా చూపారు.

## అమిత్ షా అనునయించినా తగ్గని ఈశ్వరప్ప : యడియూరప్ప కుమారుడిపై పోటీకి సై

కర్నాటక కాషాయ పార్టీలో విభేదాలు తీవ్రమయ్యాయి. లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల జాబితాపై ఆగ్రహావేశాలు చల్లారడం లేదు. తన కుమారుడికి టికెట్ రాకుండా అడ్డుకున్న మాజీ సీఎం బీఎస్ యడియూరప్పపై సీనియర్ నేత కేఎస్ ఈశ్వరప్ప గుర్రుగా ఉన్నారు. యడియూరప్పపై కోపంతో శివమొగ్గలో ఆయన కుమారుడిపై ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు ఈశ్వరప్ప సిద్ధమయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్



షా నచ్చచెప్పినా పోటీ నుంచి వైదొలగేందుకు ఆయన నసేమిరా అంటుండటం కాషాయ పార్టీలో కలకలం రేపుతోంది. హావేరి స్థానం నుంచి తన కుమారుడు కేఈ కంటేష్‌కు టికెట్ దక్కకుండా యడియూరప్ప అడ్డుకున్నారని ఈశ్వరప్ప కినుక వహించారు9. 2009 నుంచి యడియూరప్ప ఆయన కుమారుడు బీవై రాఘవేంద్ర శివమొగ్గ నియోజకవర్గం నుంచి గెలుపొందుతున్నారు. ఇక ఈసారి ఈశ్వరప్పతో పాటు కాంగ్రెస్ అభ్యర్థి శివరాజ్‌కుమార్ నుంచి బీవై రాఘవేంద్రకు పోటీ ఎదురవనుంది. కురుబ సామాజికవర్గానికి చెందిన ఈశ్వరప్ప శివమొగ్గ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు గెలుపొందడం గమనార్హం. తాను ఎన్నికల రాజకీయాల నుంచి వైదొలగుతానని గతంలో ప్రకటించిన ఈశ్వరప్ప తన కుమారుడికి బీజేపీ టికెట్ నిరాకరించడంతో తన మనసు మార్చుకున్నారు. గత నెల 18న శివమొగ్గలో జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీకి సైతం ఈశ్వరప్ప దూరంగా ఉన్నారు.

## ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు బెయిల్ మంజూరీ



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టు అయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు బెయిల్ మంజూరీ అయ్యింది. ఆర్నెళ్ల తర్వాత ఆయనకు బెయిల్ ఇచ్చారు. ఎక్సైజ్ కేసుతో లింకున్న మనీల్యాండరింగ్ కేసులో ఎంపీ సంజయ్ సింగ్‌ను రిలీజ్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు బెయిల్ మంజూరీ చేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్త, ప్రసన్న బీ వరాలేతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. ఎంపీ సంజయ్ సింగ్ కస్టడీ అవసరం లేదని ఈడీ చెప్పడంతో కోర్టు ఆ ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎంపీ సంజయ్ సింగ్ కస్టడీ అవసరమా లేదా అని ఇవాళ లంచ్ బ్రేక్‌కు ముందు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును కోర్టు అడిగింది. అయితే భోజన విరామం తర్వాత ఆయన కోర్టుకు వివరణ ఇచ్చారు. మద్యం కేసులో సంజయ్ సింగ్ అవసరమే ఉన్నా.. ఆయన కస్టడీ అవసరం లేదని, ఆయనకు బెయిల్ ఇవ్వవచ్చు అని కోర్టుకు ఈడీ చెప్పింది. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం బెయిల్ మంజూరీ చేశారు.

## 'చైనా తెలివి తక్కువ ప్రయత్నం'.. పేర్ల మార్పుపై భారత్ ఫైర్



న్యూఢిల్లీ: అరుణాచల్ ప్రదేశ్‌లోని 30 ప్రాంతాలకు చైనా కొత్త పేర్లు పెట్టడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదంటూ చైనా వితండవాదం చేస్తూ కవ్వింపులకు దిగుతున్న విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ చైనా వ్యవరిస్తున్న తీరుపై భారత విదేశి వ్యవహారాల అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అరుణాచల్ ప్రదేశ్ కోసం చైనా కనిపెట్టిన పేర్లను భారత్ తిరస్కరించింది. 'భారతదేశంలో అంతర్భగమైన అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు పేర్లు మార్చే తెలివి తక్కువ ప్రయత్నాలకు పూనుకున్నారు. అటువంటి తెలివి తక్కువ ప్రయత్నాలను తిరస్కరిస్తున్నాం. అక్కడి ప్రాంతాలకు పేర్లు పెట్టడం వల్ల అరుణాప్రదేశ్ చైనాది అయిపోదు. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లోని అంతర్భాగమే' అని రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. చైనా ఎన్ని నిరాధారమైన వాదనలు చేసినా అరుణాచల్ ప్రదేశ్.. భారత్‌లో అంతర్భాగమని మర్చి 28న భారత్ తేల్చి చెప్పింది. చైనా పలుసార్లు కొత్త వాదనలకు తెరలేపినా.. ఈ విషయంలో భారత్ వైఖరిని మార్చలేదని తెలిపింది. అరుణచల్ ప్రదేశ్‌లో చైనా పేర్లు మార్చిన 30 ప్రాంతాల్లో.. 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం , కొంత భూభాగం ఉన్నాయని సోమవారం పలు కథనాలు వెలువడ్డ విషయం తెసిందే.

## సుప్రీంకోర్టుకు క్షమాపణలు చెప్పిన బాబా రాందేవ్

న్యూఢిల్లీ: పతంజలి ఉత్పత్తుల గురించి తప్పుడు యాడ్స్ ఇచ్చిన కేసులో యోగా గురువు బాబా రాందేవ్‌ఇవాళ సుప్రీంకోర్టు ముందు క్షమాపణలు చెప్పారు. ఆ కేసులో ప్రత్యక్షంగా ఇవాళ ఆయన కోర్టుకు హాజరయ్యారు. రాందేవ్, బాలకృష్ణలు వ్యక్తిగతం హాజరు కావాలని కోర్టు ఆదేశించిందని, ఆ ఆదేశాల ప్రకారం ఆ ఇద్దరూ కోర్టుకు వచ్చినట్లు వాళ్ల తరపు న్యాయవాది వెల్లడించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన కేసులో రాందేవ్ బాబా క్షమాపణలు తెలిపారు. పతంజలి సంస్థ ఉత్పత్తులకు గురించి మెడికల్ యాడ్స్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ కేసులో గతంలో పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రత్యక్షంగా కోర్టుకు క్షమాపణలు చెప్పారు. జస్టిస్ హిమా కోహ్లీ, అషానుద్దిన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వారం రోజుల్లోగా మెడికల్ యాడ్స్ కేసులో కొత్త అఫిడవిట్ దాఖలు చేయాలని బాబా రాందేవ్, బాలకృష్ణకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**8 మంది మావోయిస్టుల మృతి**



రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలోని కొర్చోలి అటవీ ప్రాంతంలో పోలీసులకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది నక్సలైట్లు మృతి చెందారు. పెద్ద సంఖ్యలో నక్సల్స్ గాయపడినట్లు సమాచారం. గంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన నక్సల్స్ మృత దేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలం నుంచి ఇన్సాస్, ఎల్ ఎంజీ వంటి ఆటోమేటిక్ ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఆర్జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా, బస్తర్ ఫైటర్స్ బలగాలు ఇంకా ఎదురు కాల్పుల్లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. వారం రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్‌తో సహా ఏడు జిల్లాలున్న బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ఈ ఏడాది భద్రతా బలగాలు, పోలీసుల..చేపట్టిన మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటి వరకు 34 మంది నక్సలైట్లు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇక.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ మొదటి దశలో ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. దీంతో ఈ ప్రాంతాన్ని భద్రతా బలగాలు మరింత జల్లెడ పడుతున్నారు.

## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి : ఎమ్మెల్యే కోవలక్ష్మి



కుమ్రం భీం ఆసిఫాబాద్ : కరువు కాలంలో తీవ్రంగా నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి( డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు సమస్యలను పరిష్కరించ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయక సతమతమవుతోందని విమర్శించారు. పంట సాగుకు నీరు అందక ఎండిపోయిన పంటలను గుర్తించి ఎకరానికి 25 వేల రూపాయలు అందించాలని, ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు పండించిన పంటలకు రూ.500 బోనస్ ప్రకటిస్తామని, రైతుబంధు కింద ఎకరానికి కౌలు రైతులకు రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు అందించలేదని దుయ్యాపట్టారు. అదేవిధంగా రైతుల కోసం నూతనంగా ఏ పథకాన్ని ప్రారంభించలేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల ఆధారంగానే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వము ఉద్యోగాలు ఇస్తోందని అరోపించారు. అబద్ధపు ప్రచారాలతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. అంతకుముందు బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రైతులకు పంట నష్టం,పంటల పై బోనస్ ప్రకటిం చాలనే డిమాండ్ల తో ఎమ్మెల్యే తో పాటు పార్టీ నాయకులు కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జడ్పిటిసి అరిగేలా నాగేశ్వరరావు, నాయకులు సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని వీడటం బాధగానే ఉంది: కడియం శ్రీహరి

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీని వీడటం కొంత బాధగానే ఉందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ పట్ల తనకు గౌరవం ఉంది, ఆయనపై ఏ రకమైన విమర్శలు చేయదలచుకోలేదని చెప్పారు. పార్టీ తనకు అవకాశాలు ఇచ్చింది, తాను వాటిని సద్వినియోగం చేసుకున్నాని తెలిపారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఉన్న తన నివాసంలో కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. బీజేపీ ఇతర పార్టీల ప్రభుత్వాలను కూలుస్తున్నదని, అందుకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. ప్రతిపక్ష పార్టీలను బీజేపీ వేధిస్తున్నదని విమర్శించారు. ఇతర ఎమ్మెల్యేల మీద, ప్రతిపక్ష పార్టీల నాయకుల ఈడీ, సీబీఐ కేసులు పెట్టి ప్రభుత్వాలను కూలగొట్టి అధికారం చలాయించాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ధోకా లేదు. తాను ఈ రోజే కాంగ్రెస్‌లోకి వచ్చానని, అందువల్ల పార్టీలోని షిండేల గురించి తనకు తెలియదన్నారు.



# ఉత్కంఠ రేపుతున్న విశాఖ

విశాఖపట్టణం, ఏప్రిల్ 2, రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖ రాజకీయాలు ఎలా ఉన్నాయి? ఎప్పుడూ నాన్‌లోకల్ లీడర్లు పోటీపడే ఉక్కు నగరంలో తొలిసారి ఇద్దరు స్థానికులు పోటీ పడుతున్నారు. ఆ ఇద్దరు కూడా బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న వారే కావడంతో అందరి దృష్టి ఆకర్షిస్తోంది విశాఖ. నువ్వా-నేనా అన్నట్లు సాగుతున్న విశాఖ లోక్‌సభ సీటులో ఈసారి గెలిచేది ఎవరు? రాష్ట్ర మంత్రి బొత్స సతీమణి, మాజీ ఎంపీ బొత్స ఝూన్సీకి.. గీతం విద్యాసంస్థల అధినేత శ్రీభరత్‌కు మధ్య పోటీ హైటెన్షన్‌గా మారుతోందా? అందాల నగరం.. రాష్ట్ర ఆర్థిక రంగానికి ఆయువు పట్టులాంటి విశాఖపట్నం.. రాష్ట్ర రాజకీయాలకు కూడా అనధికార రాజకీయ కేంద్రంగా మారింది. స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డ్, నావికాదళంతోపాటు పలు పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు నిలయమైన విశాఖలో వివిధ భాషలు, ప్రాంతాల వారు అధికంగా నివసిస్తుంటారు. అందుకే ఇక్కడ రాజకీయం కూడా పార్టీలు, ప్రాంతాలకతీతంగా కొనసాగుతోంది. ముఖ్యంగా విశాఖ ఎంపీ అంటే విపరీతమైన క్రేజ్ చూపిస్తుంటారు నేతలు. ఇతర ప్రాంతాల వారు ఎక్కువగా ఉండటంతో విశాఖ ఎంపీగా పోటీకి కూడా స్థానికేతర నాయకులే ఎక్కువగా ఉవ్విళ్లూరుతుంటారుఐతే ఈసారి తొలిసారిగా ఇద్దరు స్థానికులు పోటీ చేస్తుండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది. అధికార పార్టీ తరఫున రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి పోటీ చేస్తుండగా, టీడీపీ అభ్యర్థిగా గీతం విద్యాసంస్థల అధినేత భరత్ రంగంలోకి దిగారు. టీడీపీ యువనేత లోకేశ్ తోడల్లుడు, బాలయ్య చిన అల్లుడైన భరత్ విజయం ఆ పార్టీకి ప్రతిష్టాత్మకం కావడంతో విశాఖ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయిగత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన భరత్, సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై కేవలం 4వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో జనసేన, బీజేపీ వేర్వేరుగా పోటీ చేయడం, జనసేన అభ్యర్థిగా మాజీ జేడీ లక్ష్మీనారాయణ దాదాపు రెండు లక్షల పైగా ఓట్లు చీల్చడంతో పరాజయం పాలయ్యారు భరత్. నగరంలోని నాలుగు ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్నా టీడీపీకి చేదు ఫలితమే ఎదురైంది. ఇదే సమయంలో ఎస్.కోట, భీమిలి, గాజువాక స్థానాల్లో సాధించిన విజయంతో వైసీపీ విశాఖ ఎంపీ సీటును గెలుచుకుంది. ఐతే ఈసారి సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యానారాయణ విశాఖ తూర్పు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తుండటంతో ఆయన స్థానంలో మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మిని బరిలోకి దింపింది అధికార పార్టీ. ఉత్తరాంధ్రలో కీలక నాయకుడైన రాష్ట్ర మంత్రి బొత్సకు విశాఖ నగరంలో కూడా గట్టిపట్టే ఉంది. పైగా ఆయన సతీమణి ఝాన్సీలక్ష్మి కూడా విశాఖలోనే పుట్టి పెరిగారు. ఇక్కడి ఆంధ్రా వర్సిటీలో చదువుకున్న ఝాన్సీలక్ష్మి.. వచ్చే ఎన్నికల్లో విజయంపై ధీమాగా ఉన్నారు. స్థానికంగా తన కుటుంబానికి ఉన్న పలుకుబడితోపాటు గతంలో ఎంపీగా తాను చేసిన పనులే గెలిపిస్తాయంటున్నారు ఝాన్సీలక్ష్మి. ఉత్తరాంధ్ర రాజకీయాలకు గేట్ వేగా చెప్పే విశాఖలో గెలవడం రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకం. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి బొత్సకు? మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబుకు విశాఖలో విజయం వ్యక్తిగతంగా చాలా అవసరం. విశాఖలో ఝాన్సీలక్ష్మి విజయం సాధిస్తే, వైసీపీలో బొత్స పాత్ర మరింత కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రభుత్వంలోనూ ఆయన ప్రాధాన్యం పెరగనుంది. ఇక టీడీపీ విశాఖ సీటు గెలవడం పార్టీతోపాటు చంద్రబాబుకు వ్యక్తిగతంగా చాలా అవరసరమని చెబుతున్నారు పరిశీలకులు. తన కుమారుడి తోడల్లుడైన భరత్‌ను గెలిపించే బాధ్యత తన భుజస్కందాలపై వేసుకున్న చంద్రబాబు? ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా విశాఖ సీటును వదులుకోలేదని చెబుతున్నారు. విశాఖ ఎంపీ సీటు కోసం బీజేపీ జాతీయ స్థాయిలో బాబుపై ఒత్తిడి తెచ్చింది. కానీ, తన కుటుంబ అవసరాలు దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు? భరత్ స్థానాన్ని వదులుకోలేదంటున్నారు. ఇదే భరత్ తొలి విజయంగా చెబుతున్నారు ఆ పార్టీ నేతలు. ఇలా రెండు పార్టీలకు కీలకమైన విశాఖలో ప్రస్తుతం రాజకీయం నువ్వా ? నేనా అన్నట్లు సాగుతోంది. ఓ వైపు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి విస్తృత ప్రచారం చేస్తుండగా, మరోవైపు భరత్.. యువతతో మమేకమవుతూ రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో తన మార్క్ చూపిస్తున్నారు. డైలాగ్ విత్ భరత్ అనే కార్యక్రమం ద్వారా స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న భరత్.. తాను గెలిస్తే ఏం చేస్తానో ప్రజలకు వివరిస్తున్నారు. ఇప్పటికే మెడికల్ క్యాంపులతో సేవా కార్యక్రమాలు చేసిన భరత్?. వినూత్న పంథాలో ప్రచారం చేస్తూ ప్రజల్లో క్రేజ్ పెంచుకుంటున్నారు. ఇక వైసీపీ కూడా వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. విశాఖ నగరంలో బీసీ సామాజికవర్గం ఓట్లు ఎక్కువ. దీంతో బీసీ మహిళా నేతను రంగంలోకి దింపింది. నగరంలో యాదవ సామాజికవర్గంతోపాటు, తూర్పు కాపు, మత్స్యకార, గవర, వెలమ కులాల ఓట్లు అధికంగానే ఉన్నాయి. వీరంతా వెనుకబడిన వర్గాలే కావడంతో బీసీ కార్డు ప్రయోగిస్తోంది వైసీపీ? అంతేకాకుండా ఉత్తరాంధ్రలోని కీలక రాజకీయ కుటుంబానికి చెందిన మహిళా నేత కావడంతో టీడీపీకి దీటుగా పోటీ ఇస్తున్నారు బొత్స ఝాన్సీలక్ష్మి. పార్లమెంట్ సమన్వయకర్తగా ఆమె ప్రకటించిన నుంచే ప్రజల్లో తిరుగుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి తిరుగుతున్న ఝాన్సీలక్ష్మి? విజయంపై పక్కా ధీమా ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం రెండు పార్టీల అభ్యర్థుల ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఎమ్మెల్యేల అండదండలతో టీడీపీ? పరిపాలన రాజధాని, సంక్షేమ పథకాలపై ఆశలు పెట్టుకుని వైసీపీ విశాఖ సీటు తమదంటే తమదని చెప్పుకుంటున్నాయి. కానీ, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వేజోన్ వంటి ప్రధాన సమస్యలు ఇరు పార్టీలకూ సవాల్‌గా మారాయి. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైసీపీ.. విశాఖ అభివృద్ధిని గాలికొదిలేసిందని టీడీపీ ఆరోపిస్తుండగా, స్టీల్‌ప్లాంట్, రైల్వేజోన్‌పై సహకరించని బీజేపీతో కలిసిపోటీ చేయడం టీడీపీకి ఇబ్బందికరంగా మారింది. మొత్తానికి రెండు పార్టీలకూ ఒకే సమస్య గుదిబండగా మారడంతో ఓటర్లు ఎవరిని ఆదరిస్తారనేది ఉత్కంఠ రేపుతోంది.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుటుంబాన్ని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే జయరాములుకు ఏ మాత్రం లేదు

### జయరాములకు కనీసం పది ఓట్లు కూడా లేవ్వు

### బి కోడూరు మండల టిడిపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

బద్వేలు,బి.కోడూరు మండలం లో టీడీపీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ విజయమ్మ కుటుంబాన్ని గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే జయరాములకు లేదన్నారు. ఐదు సంవత్సరాల ఎమ్మెల్యేగా ఉండి ఎస్సీ సామాజిక వర్గానికి ఏమి చేశావు చేసి ఉంటే ఒక్కటైనా నిరూపించు నీకు దమ్ముంటే అన్నారు. విజయమ్మను స్థానికరాలు కాదని అనడం దుర్మార్గమన్నారు. ఆమె పుట్టినప్పటి నుండి బద్వేల్ లో ఉంటూ విద్యాభ్యాసం కూడా బద్వేల్ లోనే జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కార్యకర్తలకు మోసం చేసిన ఏకైక వ్యక్తి నువ్వే అన్నారు. తమ సొంత లాభాల కోసం పని చేశావు తప్ప కార్యకర్తలకు ఏమైనా న్యాయం చేశావని ప్రశ్నించారు. నీది ఏ ఊరో తెలీక ఉక్కిరి బిక్కిరి అవుతున్నావ్ విజయమ్మ గురించి మాట్లాడే అర్హత దమ్ము నీకు లేదని ఆయన అన్నారు. టిడిపిలో ఉన్నప్పుడు కార్యకర్తలను ఇబ్బందులు గురి చేసావ్ తప్ప వారికి ఎటువంటి న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. అధిష్టానం నిర్ణయం మేరకు మాత్రమే అభ్యర్థులు మారుస్తారు తప్ప వారికి ఎటువంటి అన్యాయం చేయలేదన్నారు. వారిని అభ్యర్థిగా నిలబెట్టినప్పుడు కష్టపడి పని చేయలేదా అని ప్రశ్నించారు. నువ్వు పోటీ చేస్తే కనీసం నీ సామాజిక వర్గంలోని 10 ఓట్లు కూడా వేపించుకునే సత్తా నీకు లేదన్నారు. ఎవరినైనా మాట్లాడే ముందు అర్హత మించి మాట్లాడకూడదు అన్నారు.

## రాజాం లో ఐపీఎల్ క్రికెటర్ల సందడి...

శ్రీకాకుళం,ఐపీఎల్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాంలో జిఎంఆర్ ఐటి క్యాంపస్ ను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఢిల్లీ క్యాపిటల్స్ డైరక్టర్ సౌరభ్ గంగూలి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చాలా చురుకుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిఎంఆర్ సంస్థల చైర్మన్ గ్రంధి మల్లికార్జునరావు అభినందించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన జిఎంఆర్ ఐటి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు బహుమతులు క్రీడాకారులు అందజేశారు. ఐపిఎల్ ఢిల్లీ క్యాపిటల్ క్రికెటర్లను చూడటానికి విద్యార్థులు యువత ఎంతో ఉత్సాహాన్ని చూపారు...

## బీజేపీ లో బయటపడ్డ వర్గపోరు

పార్వతీపురం మన్యం,బిజెపి అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత పర్యటనలో విబేధాలు బగ్గుమన్నాయి. మన్యం జిల్లా బిజెపి కార్యాలయంలో వర్గపోరు బయటపడింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆదినుంచి పార్టీలో ఉన్న వారిని విస్మరించారని మరో వర్గం ఆందోళనకు దిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. పెన్షన్లను వెంటనే పంపిణీ చేయాలిపూతలపట్టు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్‌పూతల పట్టు,ప్రతినెల ఒకటో పంపిణీ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఏ మాత్రం అడ్డు కాదన్నారు, వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పైన బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. పెన్షన్ల కార్యక్రమం ఈనాటిది కాదు, గత తెలుగుదేశం ప్రభుత్వంలో 200 నుంచి 2000 వరకు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు దే అన్నారు,

## వలంటీర్ల రాజీనామాల వెనుక...



విజయవాడ, ఏప్రిల్ 2 ఏపీలో వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్?లో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రోజుకో వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య వివాదానికి దారి తీస్తోంది. ఎన్నికల కమిషన్ వేదికగా వైసీపీ, టీడీపీ ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. కొన్నాళ్ల క్రితం వరకు ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని రెండు పార్టీలు విమర్శలు చేసుకున్నాయి. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ రెండు పార్టీలు విమర్శలు చేసుకున్నాయి. ఆ తర్వాత వాలంటీర్ల వ్యవహారంపై వరుసగా ఎన్నికల కమిషన్?కు తెలుగుదేశం పార్టీ ఫిర్యాదులు చేస్తూ వస్తోంది. తాజాగా మరోసారి వలంటీర్ల వ్యవహారంపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ వర్సెస్ ప్రతిపక్షాలు అన్నట్లు మారిపోయింది. వృద్ధులను ఇబ్బంది పెట్టేలా టీడీపీ చర్యలంటున్న వైసీపీ.. కాదు, డబ్బులు లేనందునే మాపై ఆరోపణలు అంటోంది టీడీపీ. పెన్షన్ల పంపిణీపై కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ దుమారాన్ని రేపాయి. టీడీపీ-బీజేపీల బినామీ సంస్థతో ఈసీకి ఫిర్యాదు చేయించడంతోనే అంతా జరిగిందనేది వైసీపీ వాదన. ఎప్పటి మాదిరిగానే పెన్షన్లు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలంటూ ప్రతిపక్షాల విమర్శలతో ఎన్నికల ముందు కాకమరింత పెరిగింది. వాలంటీర్ల విధులపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. వారికి ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లు, ఫోన్లను ఎన్నికల అధికారుల వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఇక నేరుగా వైసీపీ తరఫున ప్రచారం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజీనామా చేసినందున వారి కార్యకలాపాలపై ఎలాంటి ఆంక్షలు ఉండవు. వారిని పోలింగ్ ఏజెంట్లుగా కూడా కూర్చోబెట్టాలన్న ఆలోచనతో వైసీపీ నేతలు ఉన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి 50 ఇళ్లను ఒక వాలంటీర్ చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నియమించారు. వారు సంక్షేమ పథకాలను లబ్ధిదారులను నేరుగా ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. వాలంటీర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కొన్ని ప్రాంతాల్లో విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెతాయి. దీంతో ఈ ఎన్నికల్లో వాలంటీర్లను వినియోగించొద్దని పలువురు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు వచ్చే ఎన్నికల్లో వాలంటీర్లను వినియోగించొద్దని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఏప్రిల్ 1 నుంచి మూడు రోజుల పాటు పింఛన్ పంపిణీ చేయాల్సి ఉండగా వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకూ వారి సేవలు నిలిపివేయాలని సూచించిందవాలంటీర్లు ఉద్యోగులు కారు. వారు గౌరవ వేతనానికి పనిచేస్తున్నారు. ఈ కారణంగా సర్వీస్ రూల్స్ వర్తించవు. అయితే ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటున్నందున రాజకీయ పార్టీలకు నేరుగా పని చేయలేరు. రాజీనామాలు చేస్తే ఎవరికైనా పని చేసుకోవచ్చు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే వాలంటీర్లను.. మళ్లీ వాలంటీర్లుగా నియమించుకునే అవకాశంం ఉంది. కానీ ప్రభుత్వం మారితే రాజీనామా చే?సిన వారిని మళ్లీ తీసుకునే అవకాశం ఉండదు. ఎందుకంటే వారు నేరుగా వైసీపీకి పని చేసి ఉన్నారు కాబట్టి.. ప్రభు?తవం మారితే తీసుకోరు. రాజీనామాలు చేయకుండా.. వైసీపీకి పని చేయకుండా ఉన్న వాలంటర్లను మాత్రం కొనసాగిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వరుసగా హామీ ఇస్తూ వస్తున్నారు. వాలంటీర్లకు యాభైవేల వరకూ ఆదాయం వచ్చేలా చూస్తానని చెబుతున్నారు. వైసీపీ చెప్పినట్లుగా చేయకుండా.. నీతిగా.. నిజాయితీగా విధులు నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు రావంటున్నారు. ఈ క్రమంలో కొంత మంది వాలంటీర్లు తటస్థంగా ఉన్నప్పటికీ మెజారిటీ వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. ప్రభుత్వం మారితే వీరెవరికి మళ్లీ అవకాశం వచ్చే చాన్స్ లేదు.

## వాటర్ ట్రీ...

ఏలూరు, ఏప్రిల్ 2 ,అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం కింటుకూరు ఫారెస్ట్‌లో చెట్టు నుంచి నీరు వస్తున్న వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ చెట్టు నుంచి నీరు బయటకు వస్తున్న వీడియో నిజమేనా.. లేక ఎడిటింగ్ వీడియోనా అని చర్చ జరుగుతోంది. అల్లూరి జిల్లా రంపచోడవరం మండల పరిధిలో పర్యటిస్తున్న క్రమంలో కింటుకూరు ఫారెస్ట్‌లోకి ఎఫ్‌డీవో నరేంద్రయాన్, రేంజ్ అధికారి దుర్గాకుమార్, సిబ్బందితో కలిసి వెళ్లారు. వెంట తెచ్చుకున్న నీళ్లు నిండుకోవడంతో అక్కడ జరిగిన చర్చలో ఈ విషయం బయటకు వచ్చింది. అధికారులతో పాటు వెళ్లిన స్థానిక గిరిజనలు చెట్టులో కావాలిసినంత నీళ్లు దొరుకుతాయని చెప్పడంతో అక్కడకు వెళ్లినట్లు డీఎఫ్ఓ జి.జి.నరేంద్రయాన్ తెలిపారు. ఈ చెట్లు గురించి గత సుమారు ఎనిమిదేళ్ల కిందట తెలిసింది. అయితే ఇప్పటివరకూ వెళ్లి అలాంటి చెట్లు చూడలేదు. అక్కడకు వెళ్లి చెట్టు మొదలు భాగంలో కత్తితో రంధ్రంచేయగా దాన్నుంచి నీళ్లు వచ్చాయి. ఆ సమయంలో చెట్టు నుంచి సుమారు 6 లీటర్లు వరకు నీళ్లు బయటకు వచ్చాయి - డీఎఫ్ఓ నరేంద్రయాన్‌చెట్టు నుంచి నీళ్లు రావడం అరుదైన విషయం కాదని, పైగా సాధారణ నల్లమద్దె చెట్టు అని అధికారులు తెలిపారు. దాని సాంకేతిక నామం(సైంటిఫిక్ నేమ్) టెర్మినాలియా టుమంటోసా అని పలుకుతారని డీఎఫ్ఓ తెలిపారు. అయితే ప్రతీ చెట్టులోనుంచి ఇలా నీళ్లు వచ్చే అవకాశం లేదని, నీళ్లు ఉన్న చెట్లు మొదలు భాగం ఉబ్బినట్లు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. కొన్నిచెట్లులో ఇది రెండు మూడు అడుగుల ఎత్తులో బాగా ఉబ్బినట్లు కనిపిస్తుందన్నారు. అయితే ఇలా నీరు వచ్చే చెట్లు చాలా అరుదుగా ఉంటాయని తెలిపారు. ఇవి వాటికి కావాల్సిన నీటిని భూమి నుంచి తీసుకుని కాండంలో(చెట్టు మొదలు భాగంలో) నిల్వ ఉంచుకుంటాయని వెల్లడించారు. నల్లమద్దెచెట్లు పాపికొండల నేషనల్ పార్కు పరిధిలో వేల సంఖ్యలో ఉన్నాయని వెల్లడించారు. నల్లమద్దె చెట్టు మొదలు భాగంలో లభించే ఈ నీళ్లు ఔషధంగా వినియోగిస్తున్నారు. ఉదర సంబంధిత ఇబ్బందులకు, వ్యాధులకు కొండారెడ్డి తెగకు చెందిన గిరిజనులు ఈ నీళ్లు ఔషదంగా వినియోగిస్తున్నట్లు తెలిపారని డీఎఫ్‌వో తెలిపారు. ఈ అటవీప్రాంతంలో దాహంగా ఉన్నప్పుడు ఈ చెట్టు నుంచి వచ్చే నీళ్లనే సేవిస్తుంటామని వారు చెప్పారని పేర్కొన్నారు. ఈనీళ్లు పులుపు, వగరు రుచితో ఉన్నాయని, ఆరోజు అటవీ ప్రాంతంలో నీళ్లు లేనప్పుడు ఈ నీటినే సేవించామని చెప్పారు. ఒక్కో చెట్టునుంచి 5 నుంచి 20 లీటర్లు వరకు ఈనీళ్లు లభిస్తాయని, ఈ నీటిని గిరిజనలు లోకల్ మెడిసిన్‌గా కూడా భావిస్తారని చెప్పారు. ఈ నీటిలో పోషక విలువలు కనుగొనేందుకు నీటిని ల్యాబ్‌కు పంపించారా అన్న ప్రశ్నకు అటువంటి ప్రయత్నం చేయలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ తరహా చెట్లు మహారాష్ట్ర, తెలంగాణ అడవుల్లోనూ ఎక్కువగా ఉన్నాయని డీఎఫ్ఓ నరేంద్రయాన్ తెలిపారు.

## మూలస్థానం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం 216 వ నెంబరు జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైనట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. స్థానికుల వివరాలు ప్రకారం రాజమండ్రి వైపు నుండి రావులపాలెం వైపు ఇటుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ను అదే మార్గంలో వెళుతున్న టిప్పర్ లారీ ఢీ కొనడంతో ట్రాక్టర్ పై కూర్చున్న మూలస్థాన అగ్రహారానికి చెందిన ఎం రామకృష్ణకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అలాగే మొదటిగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అనంతరం ట్రాక్టర్ ను ఢీకొన్నట్టు, ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి ప్రమాదం నుండి బయటపడినట్లు తెలిపారు.

## రాజకీయాలకు పూసపాటి గుడ్ బై...

విజయనగరం, ఏప్రిల్ 2,అశోక్ గజపతిరాజు... రాజకీయాల్లో ఈయన అంటే తెలియని వారుండరు. విజయనగర సంస్థానాధీశులైన గజపతిరాజుల వారసులే అశోక్ గజపతిరాజు. ఈయన తరువాత తండ్రి డాక్టర్ పి వి జి రాజు, సోదరుడు ఆనంద గజపతిరాజులు రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. వారిలానే అశోక్ గజపతిరాజు కూడా రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఎదిగారు. 1978లో తొలిసారి జనతా పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించిన అశోక్ గజపతిరాజు మొత్తం పది సార్లు ఎన్నికల బరిలో దిగగా 2004 అసెంబ్లీ ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికలు మినహా వరుసగా అన్నీ ఎన్నికల్లో గెలుస్తూనే వచ్చారు. టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, అశోక్ గజపతిరాజు ఇద్దరు ఒకేసారి అసెంబ్లీలో అడిగు పెట్టారు. రాజకీయాల్లో చంద్రబాబు నాయుడుతో సమకాలిక రాజకీయాలు చేసిన నేత. 2014లో తొలిసారి పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన అశోక్ గజపతిరాజు ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా పనిచేసి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. అనేక వినూత్న సంస్కరణలతో బ్రాండ్ క్రియేట్ చేసుకోగలిగారు. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో రెండోసారి ఎంపీగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి చవిచూశారు. అయితే ఆ ఎన్నికల సమయంలోనే అనారోగ్యంతో ఇబ్బంది పడిన అశోక్ గజపతిరాజు ఎన్నికల తరువాత మేజర్ సర్జరీ చేయించుకున్నారు. అప్పటినుంచి కొంత అనారోగ్య సమస్యలతో బాధపడుతునప్పటికీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొనేవారు. అయితే ఆ క్రమంలోనే వ్యక్తిగతంగా కూడా ఎప్పుడు లేని విధంగా అనేక సమస్యలు ఎదుర్కున్నారు. అప్పటికే మాన్సాస్ ఛైర్మన్?గా ఉన్న అశోక్ గజపతిరాజును తొలగించి ఆయన సోదరుడు ఆనంద గజపతిరాజు మొదటి భార్య కుమార్తె అయిన సంచయిత గజపతి రాజును మాన్సాస్ ఛైర్మన్ గా నియమించింది ఏపీ ప్రభుత్వం. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాలతో తిరిగి మాన్సాస్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అలా అనుకోని పరిస్థితుల్లో మాన్సాస్ ట్రస్ట్ వివాదంలో అనేక కేసులు కూడా అశోక్ గజపతిరాజు పై నమోదయ్యాయి. ఎప్పుడు లేని విధంగా 75 సంవత్సరాల వయసులో అశోక్ గజపతిరాజు అనేక ఇబ్బందులు పడ్డారు. ఇలా గతంలో ఎన్నడూ లేని విధంగా అనారోగ్య సమస్యలతో పాటు మాన్సాస్ ట్రస్ట్ వివాదాలతో అనేక సమస్యలు వెంటాడాయి.. ఈ క్రమంలోనే ప్రస్తుతం వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే లేదా ఎంపిగా బరిలోకి దిగుతారని అంతా అనుకున్నారు. అయితే విజయనగరం నుండి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈయన కుమార్తె అదితి గజపతి రాజుకు టిక్కెట్ కేటాయించింది అధిష్టానం. ఎంపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు పేరు ఖరారు చేసింది. దీంతో అశోక్ గజపతిరాజు పోటీపై అభిమానుల్లో అనేక సందేహాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన తన పోటీపై క్లారిటీ ఇచ్చారు. తాను అనారోగ్య కారణాలతోనే ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నానని, ఇక ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు. భవిష్యత్తులో ఒక సీనియర్?గా పార్టీ ఎప్పుడైనా, ఏమైనా సలహాలు అడిగితే మాత్రం తప్పకుండా ఇస్తానని అన్నారు.

## జనసేన అభ్యర్థి... వయా టీడీపీ

విజయవాడ, ఏప్రిల్ 2,జనసేన పెండింగ్ అసెంబ్లీ స్థానాల్లో అవనిగడ్డ ఒకటి. ఇప్పటివరకు 19 అసెంబ్లీ స్థానాలకు పవన్ అభ్యర్థులను ప్రకటించారు. రెండు పార్లమెంట్ స్థానాలకు సైతం అభ్యర్థులను ఖరారు చేశారు. కేవలం అవనిగడ్డతో పాటు పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సింది. అయితే ఇందులో పాలకొండ నుంచి ఆరుగురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఐ వీఆర్ఎస్ సర్వే చేసి అభ్యర్థిని డిసైడ్ చేయనున్నారు. మరోవైపు అవనిగడ్డ విషయంలో ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. అక్కడ ముగ్గురు అభ్యర్థులు పోటీపడుతున్నారు. వారిపై సర్వే నిర్వహించగా ప్రతికూల ఫలితాలు రావడంతో పవన్ పునరాలోచనలో పడ్డారు. అక్కడ టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ను జనసేనలోకి తెచ్చి టికెట్ ఇవ్వాలని పవన్ డిసైడ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. అవనిగడ్డ విషయంలో పవన్ కళ్యాణ్ చాలా రకాల వ్యూహాలను తెరపైకి తెచ్చారు. ఇక్కడ మచిలీపట్నం సిట్టింగ్ ఎంపీ వల్లభనేని బాలశౌరిని పోటీ చేయించాలని చూసినట్లు తెలుస్తోంది.

## శ్రీశైల మల్లన్న భక్తులకు దాహార్తి తీర్చిన సూర్య దేవాలయ కమిటీ సభ్యులు..



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 విభారె న్యూస్..శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ వారి ఆశీస్సులతో శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వేసవి దాహార్తి తీర్చే కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు నందికొట్కూరు రోడ్డులోని పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర శ్రీశైలము కాలినడకన వెళ్లే కర్ణాటక మహారాష్ట్ర భక్తులకు మంగళవారం ఉదయం 7 గంటల నుండి పులిహార, చల్లని మంచినీళ్ల ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది మధ్యాహ్నం 12 గంటలకి భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగినది. మంచినీటి ప్యాకెట్స్ పంపిణీ సాయంత్రం వరకు జరిగినది ఈ కార్యక్రమంలో అనేక వేల మంది భక్తులు దాహార్తిని తీర్చుకొని అన్నప్రసాదం స్వీకరించి శ్రీశైలంనకు బయలుదేరి వెళ్ళినారు కర్ణాటక మహారాష్ట్ర భక్తులు ఎంత దూరం నుంచి ఎంత ప్రయాసతో శ్రీశైలం నడుచుకుంటూ వెళ్తున్న వారికి మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో పులిహోర ప్రసాద ధాతగా చెన్న నాగమహేంద్ర యామిని దంపతులు సహకరించినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ టి ఎస్ రామకృష్ణ,డాక్టర్ నగేష్, శ్రీదేవి, వాలంటరీ రాఘవేంద్ర శర్మ, దేవాలయ స్టాఫ్ రామమహేశ్వరప్ప ధనుంజయ్ నాగరాజు మహేందర్ మద్దిలేటి వీరమ్మ చిన్మయి మాధవి ఎల్లమ్మ వీరందరూ పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేసినారు.

## పింఛన్లు పంపిణి చేయించండి..



కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 విభారె న్యూస్..సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించాలని ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. పింఛన్ల సొమ్ముతోపాటు ప్రభుత్వ నిధులు రూ.13 వేలకోట్లను ఎన్నికల కోడకు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు సీఎం జగన్ దోచి పెట్టారని విమర్శించారు. ఏప్రిల్ 1వ తేదీ పింఛన్లు పంపిణీ చేయాలని ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదని ప్రశ్నించారు.

## ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలి.. - జిల్లా కలెక్టర్



.. కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 విభారె న్యూస్.. సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం పింఛన్ల పంపిణీపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ నెల 4,5 తేదీల్లోపు పెన్షన్లు పంపిణీ పూర్తి కావాలని ఆదేశించారు.

## ఈనెల 9వ తేదీ నుండి 17 వ తేది వరకు ఉగాది, శ్రీరామనవమి ప్రత్యేక పూజలు..

కర్నూలు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 విభారె న్యూస్..09.04.2024 మంగళవారం నుండి 17.04.2024 బుధవారం పర్యంతం (ఉగాది నుండి శ్రీ రామ నవమి వరకు) శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ మహా గౌరీ అమ్మవారికి శ్రీదేవి వసంత నవరాత్రి పూజలు జరుగును.యమ దంష్ట్రలుగా పిలువబడే ఈ వసంత ఋతువు ప్రారంభంలో అమ్మవారి అర్చన ఉపాసనలచే సకల దోష పరిహారము కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలిగి లలితామహా త్రిపుర సుందరి దేవి అనుగ్రహం సిద్ధిస్తుంది.భక్తులు ఉదయం, సాయంకాలములలో సహస్రనామార్చన స్వయంగా చేసుకొనవచ్చును . 9 రోజుల పూజకు సంకల్పమునకు:-300/- సంప్రదించవలసిన నెం:-డి.లక్ష్మీనరసింహ శర్మ 8008774086..దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు..8896123777..

# 35 నవోదయ సీట్లతో తెలుగు రాష్ట్రాలలో మరోసారి విక్టరీ సునామి...

- నవోదయ ఫలితాల్లో విక్టరి ప్రభంజనం..



ఎమ్మిగనూరు ఏప్రిల్ 1 విభారె న్యూస్.. జనవరి 20వ తేదిన జరిగిన 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన విక్టరి నవోదయ శిక్షణా కేంద్రం నుండి 35 మంది ఎంపికయ్యారని శిక్షణా కేంద్రం డైరెక్టర్ చాంద్ బాష తెలిపారు. ఎంపికైన వారికి త్వరలో సర్టిఫికేట్ల పరీశీలన ఉంటుందని తెలిపారు. వరుసగా గత 20 సంవత్సరాలకు పైగా కర్నూలు జిల్లా లోనే గాక అంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో కూడా ఎవరికి సాధ్యం కాని సీట్లను ప్రతి సంవత్సరం సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రశ్నాపత్రంలో కొన్ని తప్పులు దొర్లినప్పటికి, అనువాద ధోషాలు ఉన్నప్పటికి ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు రావటం పట్ల తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.విద్యార్థుల కృషి,పట్టుదల, తల్లిదండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల అంకితభావం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.ఈ ఫలితాలు మాలో మరింత బాధ్యతను పెంచుతున్నాయని అన్నారు.ఇటీవల విడుదలైన సైనిక్ పాఠశాలల ప్రవేశ పరీక్ష ఫలితాలలో కూడా చాలా మందికి మంచి మార్కులు వచ్చాయని, వారిలో వివిధ రౌండ్లలో దాదాపు 10మంది వరకు సైనిక్ పాఠశాలల్లో సీట్లు వస్తాయని తెలుపుటకు గర్వపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో అకాడమిక్ సలహాదారు ఖాజబాష, ఉపాధ్యాయులు వికాస్, అనిల్,రవి,పాపన్న, ఖాజ మోయినుద్దీన్,రాజశేఖర్, రజని, హాస్టల్ నిర్వాహకులు కంబగిరి స్వామి, గౌరి, మహాలక్ష్మి, పుణ్యవతి మొదలగువారు పాల్గొన్నారు.

# చలువ పందీర్లు ఏర్పాటు



----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 02- పట్టణంలో ప్రదాన కూడలిలో చలువ పందీర్లు ఏర్పాటు చేసామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం యందు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ప్రదాన కూడలిలో సిగ్నల్స్ వద్ద వాహన దారులకు ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలువ పందీర్లు ఏర్పాటు చేసామని అన్నారు. శ్రీనివాస్ సెంటర్. సంజీవ్ నగర్. మున్సిపల్ కార్యాలయం. పొగాకు కంపెనీ. బోమ్మల సత్రం. బస్టాండ్ వద్ద పలు చోట్ల చలువ పందీర్లు ఏర్పాటు చేసామని కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# నంద్యాల ను అభివృద్ధి చేసాము

---ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 02 - నంద్యాలమున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు నూనెపల్లిలో వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి వార్డు ఇంచార్జ్ పార్థుడు ఆధ్వర్యంలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రచార నిర్వహించారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో నంద్యాల చిరకాల కోరిక అయిన నంద్యాల జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువచ్చమ్ , నంద్యాల నీటి కష్టాలను అమృత్ పథకం ద్వార పూర్తిచేసి చూపించాం , నంద్యాలకు మోడల్ స్కూల్ హాస్పిటల్ లనూ అర్బన్ హెల్త్ సెంటర్లను , నియోజకవర్గంలోని ప్రతి వార్డులో రోడ్లు డ్రైన్లు అభివృద్ధి పనులు చేసి చూపించాం , మీరు ఒక్క రోడ్ల కు స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ద్వార



రెండింతలు నష్టపరిహారం పొందారు , అంతే కాని తామే ఇన్నాళ్లు నంద్యాలను అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని నంద్యాల పట్టణంలోని 23 వ వార్డు నూనెపల్లి లో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఘాటుగా విమర్శించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకతల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ పున్నా శేషయ్య మరియు వైసిపి కౌన్సిలర్స్ వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 400 సీట్లు లక్ష్యంగా బిజెపి పావులు

విపక్ష పార్టీలకు ఊపిరి సల్పని విధంగా కేసులు

నిధులు లేక నీరసిస్తున్న కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీగా ఉన్నాయి. అధికారం కోసం ఎన్డీయే, ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. వరుసగా మూడోసారి విజయం సాధించి.. హ్యాట్రిక్ కొట్టే లక్ష్యంతో బీజేపీ దూసుకెళ్తోంది. అడ్డుగా ఉన్న విపక్ష పార్టీలను బొక్కలో తోసే ప్రయత్నాలు మరోవైపు చురుకుగా సాగుతున్నాయి. కేజ్రీవాల్‌ను ఇప్పటికే లోపలేశారు. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఊచలు లెక్కించేలా చేశారు. కాంగ్రెస్ మెడలు వంచి ఐటి కేసులతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. మరోవైపు కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవకుంటే మరో ఐదేళ్లు ఆగాల్సి ఉంటుంది. విక్ష పార్టీలతో కలసి ఇండియా కూటమి ఏర్పాటు చేసినందున గెలుపు లక్ష్యంగా పోరాడుతోంది. అయితే నిధుల సమస్య కూడా తీవ్రంగా వెన్నాడుతోంది. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు.. 400 సీట్లను గెలుచుకోవాలనే లక్ష్యంతో బిజెపి వ్యూహాలను సిద్ధం చేస్తోంది. మరోవైపు ఓట్ల శాతాన్ని 50 శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 400 సీట్లు వచ్చినా బీజేపీ 50 శాతం ఓట్లను సాధించగలదా అనేది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. 400 సీట్లు ఒక పార్టీ సాధించడం ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం గతంలో కాంగ్రెస్‌కు పోటీగా ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపించకపోవడంతో ఆ పార్టీ ఎక్కువ సీట్లతో అధికారాన్ని చేపట్టగలిగింది. అయితే దేశంలో 400కు పైగా సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ ఎప్పుడూ 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ తన లక్ష్యాన్ని ఎలా చేరుకోగలదా లేదా అనేది ఆసక్తి రేపుతోంది. స్వతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు 17 సార్లు లోక్‌సభ ఎన్నికలు జరగాయి. 10 సార్లు మాత్రమే పూర్తి మెజారిటీతో ఒకే పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. కాంగ్రెస్ ఏడుసార్లు, బీజేపీ రెండుసార్లు, జనతా పార్టీ ఒకసారి పూర్తిస్థాయి మెజార్టీ సీట్లు గెలుపొందాయి. 7 సార్లు లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. దేశంలో ఇప్పటి వరకు అత్యధిక సీట్లు, ఓట్లు 1984లో కాంగ్రెస్ పార్టీ సాధించింది. అదికూడా ఇందిర హత్యానంతరం రాజీవ్ పగ్గాలు చేపట్టినప్పుడు మాత్రవే సాధ్యం అయ్యింది. ఇందిరా గాంధీ హత్యానంతరం 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది. 415 సీట్లను గెలుచుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్లు 50 శాతం దాటలేదు. ఇందిరా గాంధీ హత్య తర్వాత దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ 48.1 శాతం ఓట్లతో 415 సీట్లు గెలుచు కోగలిగింది, ఇది ఇప్పటి వరకు అతిపెద్ద రికార్డు. కాంగ్రెస్ 7 సార్లు పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా ఒక్కసారి కూడా 50 శాతం ఓట్లు సాధించలేకపోయింది. ప్రస్తుతం బీజేపీ మాత్రం 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలవడమే కాకుండా 50 శాతం ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2024 ఎన్నికల్లో తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు బీజేపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది.

## సచివాలయ సిబ్బంది తోనే పింఛన్ల పంపిణీ

మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 02 -నంద్యాల పట్టణంలోని 48 వార్డుల్లో సచివాలయ సిబ్బంది చే పింఛన్ల పంపిణీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ 3 వ తేదీ నుండి ప్రతి సచివాలయం లో సిబ్బంది పింఛన్లు పంపిణీ చేస్తారని అన్నారు . పట్టణంలో 48సచివాలయాలకు సంబంధించి 19.119- పింఛన్లు ఉన్నాయని వాటికి 5 కోట్ల 77 లక్షల 27 వేలు ప్రతి నెలా పంచుతున్నారని తెలిపారు. వికలాంగులకు. వీల్ ఛైర్లో ఉన్న వారికి. నడవలేని వారికి ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేస్తారని తెలిపారు . మిగతా వారికి సచివాలయాల యందు పంపిణీ చేస్తారని అన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పంపిణీ సాగుతుందని సూచించారు . పింఛన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సచివాలయ ముందు టెంట్లు. నీళ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి టిడిపి పై నిందలా

నంద్యాల టిడిపి అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 02 - ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను ఖాళీచేసి వృద్దులు, దివ్యాంగులు, వితంతు తదితరుల పెన్షన్ ఇవ్వకుండా టిడిపి పై అవాస్థవ ప్రచారం చేయడం ఛిగ్గుచేటని నంద్యాల టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ . బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డికి తక్షణవే పెన్షన్ పంపిణికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా కలెక్టరేట్ ఆవరణలో డాక్టర్ .బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉ



న్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాలంటర్లు పెన్షన్ పంపిణి చేయరాదని ఆదేసించిందన్నారు. వాలంటీర్లు కాకుండా సచివాలయ, ఎం పి డి ఓ కార్యాలయ ప్రభుత్వ అధికారులచే పెన్షన్ పంపిణి చేయకుండా ప్రతిపక్షం టీడీపీ పై నిందలు వేసి చేతులు దులుపుకోవడం అన్యాయం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఖజానా ఖాళీ అని ప్రజలకు తెలుసని, మళ్ళీ జగన్ ప్రభుత్వం రాదని గృహించి వై సి పి కాంట్రాక్టులకు మాత్రమే బిల్లులు చెల్లించి పెన్షన్ పంపినికి నిధులు లేకుండా చేసారని ఆమె ఆరోపించారు.జిల్లా కలెక్టర్, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్వంధించి అర్హుల పెన్షన్ తక్షణమే ఇంటివద్ద అందించేలా చర్యలు తీసుకోవాలని బైరెడ్డి శబరి వినతి పత్రం ధ్వారా కోరారు.

# శానిటేషన్ పనుల పరిశీలన



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 02 - ప్రత్యేక పారిశుధ్య పనుల్లో భాగంగా పట్టణంలో చేస్తున్న శానిటేషన్ పనులను కమిషనర్ నిరంజన్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం 21 వార్డు యందు పనులను పరిశీలించారు , కమిషనర్ వెంట శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శానిటరీ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్ రెడ్డి. కలిసి పరిశీలించారు. వేస్టు ను ఎప్పటికప్పుడు డంప్ యార్డుకు తరలించాలని చెప్పారు.

## అత్యవసర మరమ్మతుల నిమిత్తం....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- ఏప్రిల్ 2 బుధవారం 3.4.24 మల్కాపురం సబ్ స్టేషన్ లో అత్యవసర మరమత్తులు కారణంగా మల్కాపురం, పెద్ద మల్కాపురం, ఎర్రగుంట్ల కమలాపురం,వలసల గ్రామాలకు మరియు ఫ్యాక్టరీలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు కరెంటు ఉండదని అలాగే రైతులకు ఇచ్చే త్రీ ఫేస్ కరెంటు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుందని ఏ. ఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు. రైతులు,ఫ్యాక్టరీ ఓనర్లు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**